దయ్యాలు.

శ్రీనివాసం నమ్మేడుగాని. నిద్రపట్టలేదు. ఏమెందుకో! ఆకాశంవైపు చూసి అమ్మా! అవియేమిటీ! ఆకాశముమీద తైతక్కలాడుతున్నాయి. కొరివిదయ్యాలని, అన్నయ్యజెప్పేడు అమ్మా!

బంగా:—అవి కొరివిదయ్యాలు కావు మెరుపులంటారు నాయనా! వాటిని.

రాత్రి 2 గం॥లయింది బంగారమ్మకు నిద్ర పట్టేసింది. శ్రీనివాసానికిమట్టుకు నిద్రపట్టలేదు. ఇంతలో అవతల వసారాలో 'బరబర' మని చప్పుడు వినబడ్డాది శ్రీనివాసానికి.

అమ్మా! అమ్మా! అని పిలిచేడు. బంగారమ్మ లేచింది. అవతలవసారాలో 'బరబరా' చప్పుడవుతోంది చూడమ్మా అన్నాడు శ్రీనివాసం.

బంగారమ్మ కొంచంసే పూరుకొని ఆచప్పుడు విని లేచిలాంతరు వెలిగించి వెంకటరావుని లేపింది.

వెంకటరావు లేచి లాంతరుపట్టుకొని గదితలుపుతీశాడు. బంగారమ్మ గుమ్మంలో నిలబడి చూసింది. ఒకయెండినఆకు నడుస్తూయున్నట్టు చూసిందామె. బంగారమ్మ నిర్ఘాంతపోయింది. ఆశ్చర్యంగా అలాచూస్తూ నిలబడిపోయింది.

ఆకుమట్టుకు అటూ, యిటూ నడుస్తోంది వెంకటావు కొంతసేపాలోచించి ముందుకొచ్చి తనమొలతాడు పట్టుమని తెంపి యీయాకు మీద కొట్టాడు. ఆకు ప్రక్కకి యెగిరిపోయింది. ఆకుకిందయున్న ఉరిడిపురుగుని చూచి పకపకా నవ్వుతున్నది బంగారమ్మ.

శ్రీని:—అన్నయ్యా! నువ్వెప్పుడూ అబదాలే చెప్తావు, దయ్యం లేదూ యేమీలేదు, నన్ను భయపెట్టడానికి నాతో యిలా కోచాలు కోసావు. నాకుయింక దయ్యాలంటే భయములేదులే!

పూడిపెద్ది సూర్యనారాయణరావు.

---

## చక్కదనము చంపునా?

మానాన్న బహుశ్రావ్యముగా కంటికి గట్టినట్టు కనుపరుస్తూ మనోహరముగా కథలు చెప్పేవాడు. ప్రవరాఖ్యుని వరూధిని మోహించింది. ప్రవరాఖ్యుడు నిబ్బరంగా నిలబడ్డాడంటారు నిజమేనా నాన్నా అన్నా. ఒక్క వరూధినీయేమిటి? యిద్దరు వరూధినీలు పట్టుకొబాధించారొకఅబ్బాయిని. ఆకథ చెబుతావినమన్నాడు మానాన్న. మాఅత్తవారియిల్లు విశాఖపట్టణంలో గడేవారికొట్లదగ్గర వుండేది. మామామగారి తండ్రి గొప్పవర్తకుడులే. నేను మెట్రిక్యులేషనుపరీక్షకు విశాఖపట్టణం మాఅత్తవారియింటికి వెళ్లా. అప్పుడే కథవిన్నాను అని కథచెప్పడం ప్రారంభించాడు.

2 ఋతువులలో మేటియైన వసంతఋతువు వచ్చింది. వేసవికాలపు శలవులిచ్చారు బడిపిల్లలకు. శలవులలో స్నేహితులింటికో బంధువులింటికో వెళ్లుట చదువుకొనే పిల్లలికలవాటేగా. మన కథానాయకుడు స్నేహితుడింటికి బయలుదేరాడు. నారాయణసింగు గొప్పయింట పుట్టినవాడు. తల్లిదండ్రులకు కడసారికుమారుడు. మన కథానాయకుని ప్రియమిత్రుడు. సింగునకు చెల్లెలు కలదు పదునారేండ్ల బాలిక. చక్కదనమెల్ల రాసి జేసి సృజించెనాబ్రహ్మ యనునట్లు ఒప్పా

210

రుచున్నదాయబల. కథానాయకుని పేరు సుందరం. మేడమీదదక్షిణపువైపుగదిలో బసయేర్పాటుచేసినాడు సుందరానికి సింగు. మేడకెదురుగానున్న పూటకూళ్ళమ్మ యింట్లో సుందరం భోజనం. పూటకూళ్ళమ్మకు యుక్తవయస్సు వచ్చిన పిల్ల శ్యామలయను పేరుతో చమత్కారముగా మాట్లాడు నేర్పు చతురగలదు.

సుందరం వీణవాయిస్తే కిన్నరులాలకించేవారట. స్నేహితులిద్దరు చదువుతూ చదువుతూ పుస్తకములచట వదిలివేసి వీణ పాడుకుంటూ తన్మయులయేవారు. ఆనందములో మునిగిపోయేవారు. సంతోషముగా నెలరోజులు గడిచిపోయాయి స్నేహితులిద్దరికి. యింతలో సింగుపెళ్ళి యేర్పాటయింది. పరస్పరంగా పిల్లను చూడాలనుకున్నారు మిత్రులిద్దరు. వేషభాషలుమార్చి నూతన వధువునుదర్శించి బహుబాగని తలలూపేరు. వారంరోజులలో బంధువులతో బయలుదేరి సింగుపెళ్ళికి వెళ్ళేరు. యింటికాపలా పెద్దన్నగారిని, పెళ్ళికాని చెల్లెలిని వుంచారు. పెండ్లివారు తిరిగివచ్చేటప్పటికి కొన్ని యేర్పాటులు చేయుడానికి సుందరం వుండిపోయాడు.

సుందరం ముఖము కళంకములేని చంద్రుడే. కాంతియుక్తమగు నల్లకలువలతని కన్నులు. తుమ్మెదరెక్కల నెకసక్కెముచేయు నొగుమీసములు నిమ్మపండుచాయ మేనుకాంతి. తెల్లనిపంచ, తెల్లనిచొక్కా మామూలు దుస్తులు. కళంకములేని మానసము కపటమెరుగని హృదయము. ప్రపంచకములో యిట్టివారికే కఠినపరీక్షలొచ్చుట సహజము. సుందరం మిత్రదర్శనములేక పుస్తకములతో వీణలో కాలము గడపుచుండెను.



పట్టుపంచ కట్టి పట్టురుమాలు పైబధరించి భోజనమునకు శ్యామలయింటికి వెళ్లేడు మన కథానాయకుడు. నేడేమో శ్యామల చర్య వింతగా వుందనుకున్నాడు. స్నానమునకు నీళ్లతోడి చెంబుతో చేతికందియ్యబోయింది శ్యామల. నేనె పోసుకుంటా నన్నాడు సుందరం. వంగుతే ముందరకు పడినరిబ్బను కట్టినవాల్జడ వెనక్కేసుకుని వాల్చూపులు వెదజల్లుచు యింట్లోకివెళ్లింది శ్యామల. మైమునిమిషాల్లో స్నానముముగించి పీటమీద కూర్చున్నాడు. గుండె దడదడలాడుతోంది శ్యామలచర్యచూస్తే. వడ్డించి వయ్యారంగా చూస్తూ నిలబడింది. మీ అమ్మగారు యేదని అన్నాడు. మా అమ్మ యింట్లోకి రావల్లకాదు. నేటికి మీతోమాట్లాడుటకు సమయము చిక్కిండి. ఆలసింపక వేగిరము లెండన్నది. తెల్లబోయిన మోముతో తలయెత్తలేదు మన సుందరం. ఈ పూవులెంత సుందరముగా నున్నవో చూస్తిరా అని జడచూపించింది శ్యామల. పువ్వులు బాగానేవున్నాయి కాని నీచేష్టలు విపరీతంగా వు

న్నాయి అన్నాడు. మనస్సుకి వచ్చినప్పుడు తప్పేముంది అన్నది శ్యామల. యిట్టిమాటలు నాతో చెప్పవద్దని లేచిపోతున్నాడు. గళాలున పైనున్న కట్టుకుమాలు పట్టుకుంది. రుమాలు వదిలేసి మేడమీదకి వెళ్ళిపోయాడు.

శ్యామలవిపరీతపు చర్యలకు కలవరపడుతూ కుర్చీలోకూలపడ్డాడు. కొంతసేపయ్యాక వీణతీసి వాయించాలని చూశాడు కాని మనసేమీ బాగా లేదు. పగలంతా ఈవిధంగాకలవెలపడ్డాడు. సాయంకాలం నాలుగంటలయింది గుండె దృఢపరుచుకొని వీణ చేతపట్టి పాట ప్రారంభించాడు. పాటయందు లీనమయింది మనస్సు. వీణలో కలసిపోయింది గాత్రం. తన్మయుడై పాడుతున్నాడు.

సింగుచెల్లెలు తలంటిపోసుకొని తలార్చుకొంటూ సుందరంపాట వింటోంది. ఈమెకు కూడా పాటనేర్పించారు. వినగా వినగా మదనజ్వరము వచ్చిందమ్మాయికి. శరీరమంతా వెచ్చనయింది వేడినిట్టూర్పులొస్తున్నాయి. మనస్సు పాటలో లీనమయింది. ఒళ్లు తెలియటంలే. అప్రయత్నంగా ఎదుటున్న అద్దంలో తనప్రతిబింబము చూచుకొంది. తన సౌందర్యమునకు తానే భ్రమించింది. అనికుదకురుల సొరుచూచి భళీ అనుకుంది, తెల్లని మోముపై నల్లని ముంగురుల తీర్చిదిద్దింది. తిలకము ధరించింది. దర్పణమునందు తనయందము మరల చూచుకొంది. మేడమీదకేగి బీరువా తెరచి లంగాకట్టుకొని వోణీవేసుకొని పట్టురవిక తొడుక్కొంటూ సుందరం గదిలోకి వెళ్ళింద ఆనూతన సుందరి. మహాకవి కాళిదాసు ఈ బొండీపిల్లను ఆసమయంలో చూస్తే "అనాఘ్రాతం పుష్పం" అని శకుంతలను వర్ణించిన శ్లోకమును ఎట్లుమార్చివుండునో?



పాటలో మునిగిపోయాడు సుందరం. ఎదుటవున్న ఈ సౌందర్యరాశిని చూడనేలేదు అతని వీణ పట్టుకున్నది. సుందరం మరో అమ్మాయి వచ్చిందని భ్రాంతితో చూస్తున్నాడు. తొలకరి మెరుపులాగ మెరిసిపోతూంది అమ్మాయి. వీణ క్రిందపెట్టి రెండు చేతులు పట్టుకొని గదిలోకి రమ్మని లాగుతోంది. పులి మీద పుట్ర యిది యేమిటని భ్రమ పడుతున్నాడు సుందరం. గదిలోకి లాక్కుపోయింది. మంచం దగ్గర నిలబడ్డారు పెనుగులాడుతూ. "చెల్లెలు నామాటవినుమ, చెయ్యివదులు, నాకూ సింగుకూ భేదమేమున్నది." అంటున్నాడు సుందరం. కానిసుందరి అతనిపై పడబోవుచున్నది. "కామాతురాణాం నలజ్జానభయం". యింతలో సింగు పెద్దన్నయ్య యింటికొచ్చి మేడ ఎక్కేసరికి ఈదృశ్యం కంటబడింది. తప్పెవరిదో విమర్శ చేయలేకపోయాడు.

చనువరికాడు మూర్ఖుడు. శౌర్యమే ప్రధానమయింది. కళ్లు జేవురించాయి, కాదప్రిముట్టిపడింది, కాలాగ్నిరుద్రుడయ్యాడు. గోడకు వ్రేలాడుచున్న పట్టాకత్తి తీసి యిద్దరిని కత్తికెరజేశాడు. కథానాయకుని సౌందర్యము యిద్దరు స్త్రీలచే నపహరింపబడి మూర్ఖునిచేతిలో మూలచ్ఛేదమొనరింపబడినది. యిక చెప్పుటకేమున్నదన్నాడు మానాన్న. కథ కన్నీళ్ళతో ముగిసింది.

ఇందువల్ల సౌందర్య ముండకూడదని కాదు. స్త్రీలకైననూ పురుషులకైననూ సౌందర్యమునకుతోడు సద్గుణములుండకున్న యిట్టి ప్రమాదములు రాకతప్పవు. ఎల్లరు సద్గుణముల కొరకు పాటుపడుదురుగాక—

డొల్తాబాదా హనుమాయమ్మ.

# నిష్కళంకమైన ప్రేమ.

అది సాయంసమయము. సూర్యుడు ఎఱ్ఱవారిన ముఖముతో పశ్చిమశైల శిఖరమునందధిరోహించియుండ బంగరుపూత చందంబున సకల పదార్థములపై నీరెండ వ్యాపించి నూతనాలంకారమును తెచ్చెను. మలయమారుతము ఆరోజున జరిగిన వార్తలు బీచివొడ్డున కూర్చున్న వారి కర్ణములలో వూదుతున్నది. వీచుచున్న మలయమారుతమునకు ఒడ్డున పిల్లఅలలు లేస్తూ తీరాన్ని ముద్దుపెట్టుకుని తిరిగిపోతూన్నాయి. సుదర్శనం ఆచల్లగాలి అనుభవిస్తూ నాకేమీ సంబంధం లేదనట్లుగా నిర్మానుష్యమైన ప్రదేశమున కూర్చుని వృషాపరిణీయమును నాటకము చదువుచుండెను. ఏదియో బాధకలిగినదన్నట్లుగా వెనుకకు తన ముఖము త్రిప్పి జూచెను బి. ఏ. క్లాసు చదువుతున్న మహమ్మదీయ యువతి నెరజాణ పత్రిక జూచుచున్నది. సుదర్శనం చూపులు ఆమె హృదయములో గ్రుచ్చుకొన్నాయి. ఆమె చేతులకు బంగారు గాజులున్నవి. ఆమె హస్తము కదలినపుడెల్ల తళ తళలాడుచున్న ఆగాజులు కదలి మెఱుగులు గ్రక్కుచున్నవి. ఆమె కర్ణములనుండి వ్రేలాడుచున్న లోలక్కులు మందమారుతమునకు కదలుచున్నవి. ఆమె చెక్కిన చందనపు బొమ్మలాగాపొడుగ్గాను, తెల్పుగాను, వుంటుంది. దొండపండువంటి పెదిమలు, మృదుమృణాళికలవంటి భుజములు, ఇందుమండలములాటి ముఖపద్మము, చంద్రప్రభలలాటి చెక్కిళ్ళు, కజ్జలరేఖాంకితములైన దీర్ఘనేత్రములు, నెంతో అందం కూరుస్తాయి. సిల్కుచీరెకట్టి, కళ్ళకు చలువద్దాలు, కాళ్ళకు కలకత్తా శేండిల్సు, ధరిస్తే పాశ్చాత్యస్త్రీలు జ్ఞాపకమొస్తారు. వారిరువురి హృదయములందు ప్రేమ అంకురించింది. కొంచెంచీకటిపడింది. చంద్రుడు బాగాపైకివచ్చాడు. ఎవరిండ్లకు వారు వెళ్ళిపోయారు.

సైదా గదిలో కుర్చీమీద కూర్చుని యీ క్రిందివిధంగా పరితపించుచుండెను.

"ఆహా! యీ వియోగదుఃఖము నేగతి భరింపగలను? అనేకరీతులుగా నామనస్సు శాంతిబఱుప యత్నించితిని. కాని ఏమిజేసినను ఎంత యూరడించుకొన్నను ప్రయోజనమే లేకపోవుచున్నది. ఎంతమఱతమన్నను మఱ[illegible]లుగదే?